పేదలకు సన్నబియ్యం ఘనత కాంగ్రెస్‌దే


సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడి నర్సింగరావు


ఫిలింనగర్‌లో బియ్యం పంపిణీ చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి


అంబేద్కర్‌నగర్‌లో బియ్యం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్

● ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్, మే 1 (ఆంధ్రజ్యోతి): పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ గౌతంనగర్ రేషన్ షాపులో గురువారం సన్నబియ్యం పంపిణీని ఆయన ప్రారంభించారు. అనంతరం 18 బస్తీలకు చెందిన ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తాను నిరంతరం కృషి చేస్తున్నట్టు చెప్పారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు సమయాన్ని మరింత పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కోరనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగరావు, నగేష్‌సాగర్, ఆకుల రాజు పాల్గొన్నారు. ఫిలింనగర్ మరో బస్తీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మోహన్‌యాదవ్ పాల్గొన్నారు. సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడ అంబేద్కర్‌నగర్‌లో కార్పొరేటర్ వనం సంగీతాశ్రీనివాస్‌యాదవ్ సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో మనోజ్‌యాదవ్, శరత్ పాల్గొన్నారు.

కార్మికులు సంఘటితంగా పోరాడాలి

ఘనంగా మేడే వేడుకలు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గురువారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయా రంగాల కార్మికులు యూనియన్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికులు హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.


మేడే సందర్భంగా ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ఆవరణలో జెండా ఎగురవేస్తున్న యూనియన్ అధ్యక్షుడు రాంబాబు, పక్కన ప్రహ్లాద్, కార్మికులు


బోరబండలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ఎండీ బాబా ఫసియుద్దీన్


రహ్మత్‌నగర్‌లోని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, తదితరులు


ఎన్టీఆర్ భవన్‌లో పాల్గొన్న టీఎన్‌టీయూసీ నాయకులు జగదీష్, ప్రసాద్, జోగి నాయకుడు, కిషోర్, కనకరత్నం, సుబ్రమణ్యం తదితరులు


యూసుఫ్‌గూడలో నిర్వహించిన వేడుకల్లో సీఐటీయూ నాయకులు రాపర్తి అశోక్, యాదగిరి, సుధాకర్, కేశవులు, రాజు, ఉపేందర్


ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్.సైదయ్య, అశోక్, లింగయ్య, శ్రీధర్


కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పీవీ రవి శేఖర్‌రెడ్డి, సాయిశేషగిరిరావు, సురేందర్‌గౌడ్, శ్రీనివాస్, బాలు, తదితరులు


ఇందిరానగర్‌లోని తెలంగాణ ఫిలిం ఫెడరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలో యూనియన్ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, హెచ్.మూర్తి, వజనేపల్లి ఠాగూర్, రాము, విజయ్‌కుమార్


ఎర్రగడ్డలోని వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక నాయకులు

శ్రమశక్తి అవార్డు అందజేత


శ్రమశక్తి అవార్డు అందుకుంటున్న విద్యుత్ సంస్థ ఉద్యోగి విశాల్

ఖైరతాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ రీజనల్ అధ్యక్షుడు తోట్ల విశాల్‌కు ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు అందజేసింది. మేడే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విశాల్‌కు ఉన్నతాధికారి దానకిశోర్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా విశాల్‌ను పలువురు కార్మికులు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగరాజుతో పాటు అధికారులు అభినందించారు. తనకు శ్రమశక్తి అవార్డు వచ్చేందుకు సహకరించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు విశాల్ కృతజ్ఞతలు తెలిపారు.


బల్కంపేటలోని ప్రకృతి చికిత్సాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో శివరంజని, పద్మ, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు



ర్యాలీ నిర్వహిస్తున్న బేగంపేట నైట్ షెల్టర్ సిబ్బంది

టూరిజం కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి


కార్మిక జెండావిష్కరణలో సాంబశివారెడ్డి, రాజమౌళి తదితరులు

హైదరాబాద్ సిటీ, మే 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాంబశివారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బు రాజమౌళి ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని టూరిజం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కార్మిక జెండాను వారు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోని కార్మికులందరూ ఏకమై పెట్టుబడిదారీ వ్యవస్థను పతనం చేయాలని, శ్రమ దోపిడీని అరికట్టాలని కోరారు. కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబు, రమేష్, ఉమర్ఖాన్, మనోహర్, ఆజ్మీయా, సయ్యద్ గౌస్, కృష్ణమూర్తి, నరసింహ, కళ్యాణ్, అనిల్‌కుమార్, విజయ్ కుమార్, బల్వీర్ పాల్గొన్నారు.

తెలుగు సినిమాలకు మంచి భవిష్యత్


లైట్‌మ్యాన్ యూనియన్ నాయకులతో దిల్ రాజు

యూసుఫ్‌గూడ, మే 1 (ఆంధ్రజ్యోతి): చిత్ర పరిశ్రమలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్న తెలుగు సినిమాలకు మంచి భవిష్యత్ ఉందని తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎఫ్ డీసీ) చైర్మన్ దిల్ రాజు అన్నారు. శ్రీ కృష్ణానగర్‌లోని తెలంగాణ సినీ, టీవీ డిజిటల్ వెబ్ సిరీస్ అవుట్ డోర్ లైట్‌మెన్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే ఉత్సవాల్లో దిల్ రాజు పాల్గొని జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు వి.అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అమ్మిరాజు, యూనియన్ నాయకులు శ్రీను, నారాయణగౌడ్, సోమశేఖర్, శ్రీనివాస్, వాసుదేవారెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన జీహెచ్‌ఎంఈయూ నాయకులు


కమిషనర్‌తో జీహెచ్‌ఎంఈయూ నాయకులు

హైదరాబాద్ సిటీ, మే 1 (ఆంధ్రజ్యోతి): మేడే నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్(జీహెచ్‌ఎంఈయూ) నాయకులు గురువారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. యూనియన్ అధ్యక్షుడు ఊదరి గోపాల్ నేతృత్వంలో కమిషనర్‌కు అభినందనలు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రాంకీ సంస్థ పారిశుధ్య నిల్వ, నిర్వహణ చేపడుతుందని, ఇతర రాష్ట్రాల్లో ఈ సంస్థతో చేసుకున్న ఒప్పందాలను స్థానిక కార్పొరేషన్లు రద్దు చేసుకోగా, ఇక్కడ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. దీంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

వాళ్లు హోంలో చేరుస్తారు.. వీరు వెళ్లిపోతారు..

● యాచకులను హోంలో చేర్చిన ట్రాఫిక్ పోలీసులు

● గంటలోపే హోం నుంచి గాయబ్

బేగంపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సిగ్నల్ వద్ద, ఫుట్‌పాత్‌లపై ఉంటూ బిక్షాటన చేస్తున్న వారికి పునరావాసం కల్పించే ందుకు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 18 మంది బిచ్చగాళ్లను బేగంపేటలోని నైట్ షెల్టర్‌లో చేర్చారు. పోలీసులు వెళ్లిన గంటలోపే తాము ఉండలేమని, తమకు కుటుంబసభ్యులు ఉన్నారని వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. నార్త్‌జోన్ ట్రాఫిక్ పోలీసులు జీహెచ్‌ఎంసీ సహకారంతో బుధవారం సంగీత్, వైఎంసీఏ, సీటీఓ జంక్షన్‌తో పాటు పలు కూడళ్లు, ఫుట్‌పాత్‌లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో బిక్షాటన చేస్తున్న 18 మంది పురుషులు, 8 మంది మహిళలను గుర్తించి వారికి పునరావాసం కల్పించాలని సంకల్పించారు. అందులో భాగంగా బేగంపేట ఓల్డ్ కస్టమ్స్ బస్తీ ఫ్లై ఓవర్ కింద ఉన్న నైట్ షెల్టర్‌లో పునరావాసం కల్పించేందుకు 18 మంది పురుషులను తరలించారు.

మేముండలేం..

పోలీసులు 18 బిచ్చగాళ్లను నైట్ షెల్టర్‌లో చేర్చి వారికి అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. పోలీసులు వెళ్లిన కొద్దిసేపటికే హోంకు వచ్చిన బిచ్చగాళ్లు ఇక్కడ ఉండలేమని, తమకు కుటుంబసభ్యులు ఉన్నారని హోం సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. పోలీసులు హోంలో చేర్చిన 18 మందిలో 17 మంది బిచ్చగాళ్లు హోం నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఒకరు మాత్రమే హోంలో ఉన్నారని నైట్ షెల్టర్ సిబ్బంది తెలిపారు.

పాఠశాల నిర్మాణానికి విరాళాల సేకరణ

హైదరాబాద్ సిటీ, మే 1 (ఆంధ్రజ్యోతి): ఆర్మీ ఉద్యోగుల పిల్లల పాఠశాల నిర్మాణం కోసం విరాళాల సేకరణలో భాగంగా ఉమాంగ్ ఫౌండేషన్, జేసీఐ సికింద్రాబాద్, ఎస్ఎస్‌కే క్రియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో సోమాజిగూడలోని ఓ హోటల్‌లో ఫ్యాషన్ వాక్ నిర్వహించారు. 'స్టైల్ మీట్స్ పర్పస్' మిస్, మిస్టర్, మిసెస్ ఇండియా ఫ్యాషన్ వాక్‌లో పలువురు కంటెస్టెంట్‌లు పాల్గొన్నారు. ఈ వాక్‌లో మిస్ గ్రాండ్ ఇండియా విన్నర్ ప్రాచీ నాగ్‌పాల్, రాజేష్ కుంద్రా, స్నేహల్, క్రాంతి కుమార్, పూజా పటేల్, ఆదిత్ వర్మ, ప్రతిమాసింగ్ పాల్గొన్నారు.

జనగణనలో కులగణన నిర్ణయానికి స్వాగతం

పంజాగుట్ట, మే 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోందని బీసీ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు పాలూరు రామకృష్ణయ్య ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 9వ షెడ్యూల్‌తో సంబంధం లేకుండా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం సోమాజిగూడలోని ఫ్రంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని, బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు రాజారామ్ యాదవ్, వెంకటేష్‌గౌడ్, రాష్ట్రీయ నారీ సమాజ్ అధ్యక్షులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమ అన్నారు. ఇది బీసీల పోరాట ఫలితమని వారు పేర్కొన్నారు. దేశంలో వచ్చిన ప్రతీ మార్పులో కులం పాత్ర ఉందని, జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రచయిత ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెఫర్డ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గద్దర్ గళం వ్యవస్థాపకుడు కొల్లూరి సత్తయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, కొల్లూరి భరత్‌తో కలిసి ఆయన మాట్లాడారు. 2021లో ప్రారంభం కావాల్సిన జనాభా లెక్కలు కరోనా కారణంగా వాయిదా పడ్డాయని, 2026లోపు జనగణన, కులగణన పూర్తి చేసి లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పొగాకు పంట, ఉత్పత్తుల వాడకాన్ని నిషేధించాలి


మాట్లాడుతున్న డాక్టర్ నాగేశ్వరరావు

పంజాగుట్ట, మే 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ డ్రగ్స్ మయమైందని డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్, డాక్టర్ ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఓ.నాగేశ్వరరావు అన్నారు. పొగాకులో ఎన్నో విష పదార్థాలు ఉంటాయని, పొగాకు పంటను, ఉత్పత్తుల వాడకాన్ని నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఫౌండేషన్, ట్రస్ట్, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు పొగాకు వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొగాకు వ్యతిరేక ఉద్యమం కరపత్రాన్ని గాంధీ ఆస్పత్రి పరిపాలన విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ కేటీ రెడ్డి, ఒమేగా ఆస్పత్రి సీనియర్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వింధ్యావాసిని, డాక్టర్ ఐ.చిట్టిబాబు, సినీసంగీత దర్శకుడు బి.మోహన్, ట్రస్ట్ సమన్వయకర్త కుసుమ భోగరాజుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. పాత సినిమాలలో హీరోయిజం అంటే సిగరెట్ తాగడాన్ని చూపించే వారని డాక్టర్ కేటీ రెడ్డి అన్నారు. సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


రాష్ట్రంలో కులగణన చేసి కేంద్రానికి స్ఫూర్తిగా నిలిచి దేశవ్యాప్తంగా కులగణన చేసేలా కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి


ఉత్పత్తులను పరిశీలిస్తున్న అనితా గెహ్లాట్

సత్యసాయిలో జాతీయ చేనేత వస్త్రప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్, మే 1 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్రప్రదర్శన-2025ను మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటీఫుల్-2025 మిసెస్ క్లాసిక్ విజేత అనితా గెహ్లాట్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్ లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికీ వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్, హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారని తెలిపారు.

రేడియంట్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత


574 మార్కులు సాధించిన రుమన్‌ను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ షరీఫ్

బంజారాహిల్స్, మే 1 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిగూడ రేడియంట్ హైస్కూల్ పదోతరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన రుమన్ అత్యధికంగా 574, విజ్ఞేష్ 542 మార్కులు సాధించారు. వీరిని పాఠశాల చైర్మన్ షరీఫ్ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన విద్య నందించడం వల్ల విద్యార్థులు పరీక్షల్లో మెరుగ్గా రాణిస్తున్నారని తెలిపారు.


రంగారెడ్డి జిల్లా క్రీడాకారులతో రమేష్‌గౌడ్

3, 4న జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారులు

హైదరాబాద్ సిటీ, మే 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలో రంగారెడ్డి జిల్లా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్‌గౌడ్ తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను గురువారం బీకే గూడలోని యాష్ జిమ్‌లో ఆయన అభినందించారు. ఓల్డ్‌బోయిన్‌పల్లిలో శని, ఆదివారాల్లో మహిళలకు, పురుషులకు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టార్ విభాగాల్లో పోటీలు ఉంటాయని, పోటీదారులు ఉత్తమ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

యూసుఫ్‌గూడ/ఖైరతాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి): కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో గురువారం నుంచి జూన్ 6వ తేదీ వరకు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వస్తున్నామని స్టేడియం అడ్మిన్ అలెగ్జాండర్ తెలిపారు. పిల్లలకు ఆటలు, పెద్దలకు యోగా, జుంబా మ్యూజికల్ డ్యాన్స్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఫీజు వివరాల కోసం స్టేడియంలోగాని, ఎస్ఏటీజీఎస్‌సీ.తెలంగాణ.జీఓవీ.ఐఎన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. ఓల్డ్ సీబీఐ క్వార్టర్స్ బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ మైదానంలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి ప్రారంభించారు. కోచ్‌లకు, విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపీనాథ్, గోపాల్, ప్రతినిధులు శివరామేంద్రప్రసాద్, అనిల్, అశోక్‌యాదవ్, సంజీవ్, కోచ్‌లు జీకే కిశోర్‌కుమార్, శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చొరబడి సెల్‌ఫోన్ చోరీ

యూసుఫ్‌గూడ, మే 1 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి ఓ ఇంట్లో చొరబడి సెల్‌ఫోన్‌ను దొంగిలించాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ యాదగిరినగర్‌కు చెందిన ట్రాన్స్‌పోర్టు వ్యాపారి బి.పృథ్వీరాజు ఇంట్లో తలుపు తీసి నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి సెల్‌ఫోన్‌ను తస్కరించాడు. ఇతరుల ఫోన్ నుంచి ఫోన్ చేయగా రూ.5వేలు ఇస్తే ఫోన్ ఇస్తానని చెబుతూనే స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో పృథ్వీరాజు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నడుచుకుంటూ వెళ్తుండగా..

బంజారాహిల్స్, మే 1 (ఆంధ్రజ్యోతి): నడుచుకుంటూ వెళ్తున్న యువకుడి చేతిలో గుర్తు తెలియని వ్యక్తులు సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. మణిపూర్‌కు చెందిన మంగ్యాహోపిక్ ఓ ప్రైవేట్ సంస్థలో కాఫీ మేకర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 30న విధులు ముగించుకొని స్నేహితుడు సంజీవ్‌కుమార్‌తో కలిసి నడుచుకుంటూ ఇంటికి బయలుదేరాడు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్.1కి రాగానే వెనక నుంచి ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు అతడి చేతిలో ఉన్న సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి ఎదుట పెట్టిన ద్విచక్రవాహనం..

బంజారాహిల్స్, మే 1 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్కింగ్‌లో పెట్టిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. టోలిచౌకీకి చెందిన మహ్మద్ అబ్దుల్ ఫహీం ప్రైవేట్ ఉద్యోగి. గత నెల 30న తన యమహా ద్విచక్ర వాహనాన్ని ఇంటి ఎదుట పార్కింగ్ చేసి జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న సోదరుడిని చూసేందుకు వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి వాహనం కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



చెట్టు కింద ఉన్న ప్రయాణికులు

షెడ్లు వేసి నీడ కల్పించాలి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మే 1 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పునఃనిర్మాణ పనులు కొనసాగుతుండడంతో ఎర్రని ఎండకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేస్టేషన్‌లో ఒకే ఒక భారీ వృక్షం ఉన్నప్పటికి అది పార్కింగ్‌కు పరిమితమైంది. రైల్వేస్టేషన్ ఆవరణలో నీడ లేకపోవడంతో ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. తాత్కాలికంగా రైల్వేస్టేషన్ ఆవరణలో బోయగూడ వైపు, రైల్వేస్టేషన్ ప్రధాన ముఖద్వారం ఎదురుగా షెడ్లు నిర్మించి ప్రయాణికులకు నీడ కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పెన్షనర్ల వర్గీకరణ వద్దు

చిలకలగూడ, మే 1(ఆంధ్రజ్యోతి): చిలకలగూడ, ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ కార్యాలయంలో గురువారం మేడే వేడుకలు నిర్వహించారు. ఫెడరేషన్ అధ్యక్షుడు యస్.శ్రీధర్ మాట్లాడుతూ పెన్షనర్లను వర్గీకరించే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, కొత్త కార్మిక వ్యతిరేక విధానాలు దుష్ప్రభావం చూపుతాయని, 8వ వేతనసంఘం ఒప్పందాన్ని పెన్షనర్లందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు శివకూమార్, గిరిజ, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నోటీసులు

తిరుమలగిరి మే 1 (ఆంధ్రజ్యోతి): దుండిగల్, నాగారం, బండ్లగూడ తదితర ప్రాంతాల్లో సుమారు 18 నెలల క్రితం నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. అయితే మౌలిక సదుపాయాలు లేవనే కారణంతో కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని నగరంలోనే జీవిస్తున్నారు. రెవెన్యూ హౌజింగ్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విచారణ చేసి ఇళ్లల్లో లేనివారికి నోటీసులు జారీ చేస్తున్నారు. లబ్ధిదారులకు ఫోన్లు చేసి మండలానికి వచ్చి నోటీసులు తీసుకోవాలని హుకుం జారీ చేస్తున్నారు. ఇళ్లల్లో ఉండకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని అధికారులు కోరుతున్నారు. లబ్ధిదారులు మాత్రం డబుల్‌బెడ్‌రూంలు కేటాయించిన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తే అదే ప్రాంతంలో ఉండడానికి సిద్ధమని అని పలువురు పేర్కొంటున్నారు.

తహసీల్దార్(ఎఫ్ఏసీ) నియామకం



హరిక

తిరుమలగిరి మే 1(ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి మండలం తహసీల్దార్(ఎఫ్ఏసీ)గా డిప్యూటీ తహసీల్దార్ హరికను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న అశోక్ కుమార్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో హరికను తహసీల్దార్ ఎఫ్ఏసీగా నియమించారు. ఈ సందర్భంగా హరిక మాట్లాడుతూ పౌరులకు కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలను జాప్యం లేకుండా వెంటనే అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా రాజీవ్ యువవికాసం కోసం ఆన్‌లైన్‌లో 2589 మంది దరఖాస్తులు చేసుకున్నారని ఇప్పటివరకు 1411 దరఖాస్తులను మాత్రమే కార్యాలయంలో అందజేశారని మిగతావారు వెంటనే కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ దరఖాస్తుల స్వీకరణకు కార్యాలయంలో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యాలయ పనివేళల్లో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు.



బౌద్ధనగర్‌లో సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం

బౌద్ధనగర్, మే 1(ఆంధ్రజ్యోతి): కేంద్రం నిధులతో తెలంగాణ అభివృద్ధి చెందుతోందని బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు పి.సాయిప్రసాద్‌గౌడ్ అన్నారు. గురువారం బౌద్ధనగర్‌లో నిర్వహించిన బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడువేల కోట్ల రూపాయలతో రహదారులు, ఫ్లై ఓవర్లు, వంతెనలు, ఎక్స్‌ప్రెస్ హైవేలను 5వ తేదీన కేంద్రమంత్రులు నితిన్ గడ్కరి, జి.కిషన్‌రెడ్డిలు ప్రారంభిస్తున్నారన్నారు. బౌద్ధనగర్ డివిజన్‌లోని పోలింగ్ బూత్ వారీగా కార్యకర్తలు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు ప్రభుగుప్తా, నేతి సత్యనారాయణ, దత్తు, వీఎస్.రాజు, రఘు, సంపత్, చైతన్య, కుమార్, ఓములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ సమాచారం

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



గుర్తు తెలియని మృతదేహం

బోయినపల్లి, మే 1(ఆంధ్రజ్యోతి): హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద గుర్తుతెలియని శవం లభ్యమైన ఘటన గురువారం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శివశంకర్ వివరాల ప్రకారం న్యూబోయినపల్లి క్రాస్‌రోడ్ సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద గుర్తుతెలియని(50) వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని పరిశీలించి, చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ అతడు గుండెపోటుతో మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే బోయినపల్లి పోలీసులకు 8712660288 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బోయినపల్లి, మే 1(ఆంధ్రజ్యోతి): గత బుధవారం రాత్రి వి.భాస్కర్ చారి అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు బోయినపల్లి ఎస్.ఐ శివశంకర్ తెలిపారు. ఎస్.ఐ వివరాల ప్రకారం న్యూ బోయినపల్లి బాపూజీ నగర్‌కు చెందిన స్వర్ణకారుడిగా పనిచేస్తున్న మృతుడు తన పని ముగించుకుని ఇంటికి బైక్‌పై వెళుతున్న క్రమంలో నియంత్రణ కోల్పోయి కింద పడిపోయాడు. నిస్సహాయ స్థితిలో రోడ్డుపై పడి అతడిని స్థానికులు గుర్తించి అతని తండ్రి రాఘవచారికి సమాచారం అందించారు. అతనికి స్వల్ప గాయాలు అయ్యాయని భావించి వారు అతడ్ని ఇంటికి తీసుకెళ్లారని తెలిపారు. ఉదయం 5 గంటల సమయంలో ఎటువంటి కదలికలు కనిపించకపోవడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరిశీలించి అతడు అప్పటికే మరణించాడని ప్రకటించారని ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన కారణంగా తలకు తగిలిన గాయాలతోనే అతను మరణించినట్లు మృతుడి సోదరుడు రమేష్ చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పారిపోయి వచ్చిన బాలుడు హోంకు తరలింపు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 1 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి పారిపోయి నాంపల్లి రైల్వేస్టేషన్‌కు వచ్చిన ఓ బాలుడిని ఆర్పీఎఫ్ పోలీసులు ప్రభుత్వ హోంకు తరలించారు. నాంపల్లి ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన వివరాల ప్రకారం ఢిల్లీకి చెందిన 15 ఏళ్ల బాలుడు ఇంటి నుంచి పారిపోయి గురువారం నాంపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. 4వ నంబరు ప్లాట్‌ఫాం వద్ద ఒంటరిగా ఉండడంతో ఆర్పీఎఫ్ పోలీసులు నన్హే ఫరిస్తే ఆపరేషన్ కింద బాలుడిని గుర్తించి చేరదీశారు. ఢిల్లీకి చెందినవాడిగా బాలుడు చెబుతున్నాడని, ఆర్పీఎఫ్ పోలీసులు ప్రభుత్వ హోంకు తరలించారు. తల్లిదండ్రుల ఆచూకీ తెలుసుకున్న అనంతరం ఐడీ కార్డులు పరిశీలించి బాలుడిని అప్పగిస్తామని తెలిపారు.



బోయినపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి తదితరులు



మేడే కార్యక్రమానికి హాజరైన తలసాని శ్రీనివాస్ యాదవ్, తదితరులు



బోయినపల్లి మార్కెట్‌యార్డులో మేడే వేడుకల్లో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నర్సింహ తదితరులు

ఘనంగా మేడే వేడుకలు

బోయినపల్లి, మే1 (ఆంధ్రజ్యోతి): మేడే దినోత్సవం పురస్కరించుకుని గురువారం బోయినపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్‌టీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు రాగిరి లక్ష్మారెడ్డి, ఉద్యమకారులు గజ్జెల నగేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. నాయకుడు శంభురాజు తదితరులు పాల్గొన్నారు.

● బోయినపల్లి మార్కెట్ యార్డులో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నర్సింహ ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ఆనంద్‌బాబు, వైస్ చైర్మన్ దేవేందర్‌లు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. యార్డు పాలకమండలి సభ్యులు రాజేందర్, ప్రభాకర్, యూనియన్ నాయకులు గట్టయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి..

కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలగిరి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల రుక్మయ్య ఆధ్వర్యంలో రేణుకమాతకు పూజలు చేసి పెద్ద కమేలలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వినోద్ కుమార్, గోపి, రాజు, అనీల్ కుమార్, క్రిష్ణ, రాకేష్, సురేష్, బాబు రావు, చిన్నా, శ్రావణ్, హరి, శివ కుమార్‌లు పాల్గొన్నారు.

పద్మారావునగర్..

బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి హమాల్బస్తీలోని కమ్యూనిటీ హాలు వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. సీపీఎం నగర కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్‌రావు, బస్తీలోని దర్గా వద్ద బస్తీ నాయకులు శివప్ప, పద్మారావునగర్ ఆటోస్టాండ్ వద్ద ఎం.యాదగిరిలు జెండాలను ఎగురవేశారు. సుభాష్, రవి, హరి, బస్వరాజు, నర్సింగ్, హనుమంతు, శ్యామ్, చెందర్, విజయ్, శ్రీను, ఆటో హరిలు పాల్గొన్నారు.

రెజిమెంటల్ బజార్..

ప్రపంచంలోని కార్మికులందరూ జరుపుకొనే పండగ మేడే అని మాజీమంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మోండా మార్కెట్ డివిజన్‌లోని ఓల్డ్ జైల్‌ఖానా వద్ద వేడుకలకు హాజరై జెండాను ఎగురవేశారు. మోండా డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, జయరాజ్, మహేందర్, కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్, సంజీవ,దశరత్, శివ, గోవర్ధన్‌లు పాల్గొన్నారు.



మేడే కార్యక్రమానికి హజరైన సీపీఎం నాయకులు, బస్తీవాసులు

ప్రపంచ కార్మిక దినోత్సవం



జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డి గురువారం జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులతో కలిసి తార్నాకలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో ఐఎన్‌టీయూసీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.
- తార్నాక, ఆంధ్రజ్యోతి



గాంధీ ఆస్పత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి లక్ష్మీపతి, కోశాధికారి డెన్నీస్, పుల్లయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.
- (అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి)



అడ్డగుట్ట, తుకారాంగేట్‌లోని లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకురాలు ప్రేమ్ పావని, సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సికింద్రాబాద్ అధ్యక్షుడు గౌరి నాగరాజు, బాబు, సింగారయ్య, వెంకటేష్, రమేష్ కుమార్, రఫీ, మల్లేష్, భాస్కర్ సీపీఐ సికింద్రాబాద్ అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.
- (అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి)



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఎయిడ్ కర్నాటక ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం అడ్డగుట్ట రైల్ నిలయం అంబేద్కర్‌నగర్ ఇతర ప్రాంతాల్లో సంఘం ప్రతినిధులు జెండాను ఎగురవేశారు. సికింద్రాబాద్‌లోని 15 మురికివాడల్లో మేడే ఉత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు.
- (అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి)



కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రుక్మయ్య



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క గణేష్ ముదిరాజ్ గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మల్లేల శ్రీనివాస్‌తో కలిసి లాలాపేట్‌లోని లేబర్ అడ్డా వద్ద మేడే జెండాను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
- తార్నాక, ఆంధ్రజ్యోతి

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ : శ్రీగణేష్

సికింద్రాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి): బీజేపీ దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ విమర్శించారు. ఈ దళిత వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్ చేపట్టిన జై బాపు-జై భీం-జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి కంటోన్మెంట్‌లోని గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకోసారి కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2015 తర్వాత ఎన్నికలు నిర్వహించలేదని అన్నారు. 2020 ఫిబ్రవరిలో జరగాల్సిన ఎన్నికలను అకారణంగా వాయిదా వేస్తూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోర్డు కాలపరిమితి దాటిపోయి ఐదేళ్లు దాటినా నామినేటెడ్ సభ్యులతో పబ్బం గడుపుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక కంటోన్మెంట్ ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. అందుకే ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నామని ఆయన వెల్లడించారు. కార్యక్రమ కో-ఆర్డినేటర్, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న శ్రీగణేష్ తదితరులు



సన్నబియ్యం పంపిణీ

హైదరాబాద్ జిల్లాలోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డి గురువారం తార్నాకలోని చింతబస్తీలో రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



ఎస్ఎస్‌సీ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న సీఎంఆర్ విద్యాలయాల అధిపతి సీహెచ్ గోపాల్ రెడ్డి, డైరెక్టర్ ఎస్.కె రెడ్డి తదితరులు

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో సీఎంఆర్ హైస్కూల్ విద్యార్థుల విజయఢంకా

బోయినపల్లి, మే 1 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి ఫలితాల్లో బోయినపల్లి సీఎంఆర్ హైస్కూల్ విద్యార్థులు 99 శాతం ఫలితాలు సాధించి మండలంలో వివిధ ర్యాంకులను సొంతం చేసుకున్నారు. వీరిలో బి.వి.ఎన్.ఎస్ ఐశ్వర్య 572, మెట్టు ఆశ్రిత కుమార్, 572, పి. చరిత్ 571, డి.సాయి అచ్చుత 570, మహమ్మద్ ఆరిఫుద్దిన్ 568, ఎ.నాగసాయి హిమేష్ 568, ఆర్. ప్రణయ్ కుమార్ 563, జంపాల దినకరన్ 562, సైదా జునేరా ఫాతిమా 561, సమయ్యా సుల్తానా 554, కార్స్ సూరజ్ 541, మనీష్ 541, నసీమ తస్నీమా 540, సూర్య శ్రీకర్ మద్దాలి తిరుమల 540లు అత్యుత్తమ మార్కులు సాధించారు. మొత్తం 137 మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించి సీఎంఆర్ హైస్కూల్ ఖ్యాతిని మండల స్థాయిలో నిరూపించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రణాళికబద్ధమైన పర్యవేక్షణ, అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయ బృందం, ప్రత్యేక తరగతుల నిర్వహణ, సమయానికి అనుకూలంగా విద్యార్థులకు తగినవిధంగా మోటివేషన్ కల్పించడం ద్వారా మంచి ఫలితాలు సాధించడమే కాకుండా 90 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు తోడ్పాటు అందించిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఫలితాలు తమ స్కూళ్లపై తల్లిదండ్రులకు మంచి నమ్మకం కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల ఆవరణలో సీఎంఆర్ విద్యాలయాల అధిపతి సీహెచ్ గోపాల్ రెడ్డి, డైరెక్టర్ ఎస్.కె రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాళ్లు హోంలో చేరుస్తారు.. వీరు వెళ్లిపోతారు

- బిచ్చగాళ్లను హోంలో చేర్చిన ట్రాఫిక్ పోలీసులు
- గంటలోపే హోం నుంచి గాయబ్

బేగంపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సిగ్నల్ వద్ద, ఫుట్‌పాత్‌లపై ఉంటూ భిక్షాటన చేస్తున్న వారికి పునరావాసం కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 18 మంది బిచ్చగాళ్లను బేగంపేటలోని నైట్ షెల్టర్‌లో చేర్చారు. పోలీసులు వెళ్లిన గంటలోపే తాము ఉండలేమని, తమకు కుటుంబసభ్యులు ఉన్నారని వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. నార్త్‌జోన్ ట్రాఫిక్ పోలీసులు జీహెచ్ఎంసీ సహకారంతో బుధవారం సంగీత్, వైఎంసీఏ, సీటీఓ జంక్షన్‌తో పాటు పలు కూడళ్లు, ఫుట్‌పాత్‌లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న 18 మంది పురుషులు, 8 మంది మహిళలను గుర్తించి వారికి పునరావాసం కల్పించాలని సంకల్పించారు. అందులో భాగంగా బేగంపేట ఓల్డ్ కస్టమ్స్ బస్తీ ఫ్లై ఓవర్ కింద ఉన్న నైట్ షెల్టర్‌లో పునరావాసం కల్పించేందుకు 18మంది పురుషులను తరలించారు.

● **మేముండలేం..**

పోలీసులు 18 బిచ్చగాళ్లను నైట్ షెల్టర్‌లో చేర్చి వారికి అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. పోలీసులు వెళ్లిన కొద్దిసేపటికే హోంకు వచ్చిన బిచ్చగాళ్లు ఇక్కడ ఉండలేమని, తమకు కుటుంబ సభ్యులు ఉన్నారని హోం సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. పోలీసులు హోంలో చేర్చిన 18 మందిలో 17 మంది బిచ్చగాళ్లు హోం నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఒకరు మాత్రమే హోంలో ఉన్నారని నైట్ షెల్టర్ సిబ్బంది తెలిపారు.



ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో విద్యామందిర్ పాఠశాల యాజమాన్యం

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

తార్నాక, మే 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ కొత్తపల్లి శారున్ చెప్పారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో లాలాపేటలోని విద్యామందిర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. గురువారం పాఠశాల యాజమాన్యం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ కొత్తపల్లి శారున్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషంగా ఉందన్నారు.



పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి తదితరులు

ఉచితంగా పుస్తకాలు పంపిణీ

బౌద్ధనగర్, మే 1(ఆంధ్రజ్యోతి): మేడే సందర్భంగా నామాలగుండు బీఎన్ఆర్ గార్డెన్‌లో గురువారం సహాయ వేదిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితంగా పుస్తకాలు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి, సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యంగౌడ్, ప్రధాన కార్యదర్శి మున్నూరు చందూ, కార్యదర్శి బేజాడి కిరణ్‌లు పిల్లలకు పుస్తకాలు, పెన్సిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వేసవిలో పిల్లలు సెల్‌ఫోన్లతో కాలయాపన చేయకుండా ఆట, పాటలపై శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డాక్టర్ సంజీవరెడ్డి, టీఆర్‌టీ కుమార్, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షుడు సాయినాథ్ మాదిగ, మాజీ కార్పొరేటర్ బండారు లత తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభ్యున్నతే లక్ష్యం

బౌద్ధనగర్, మే 1(ఆంధ్రజ్యోతి): నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం బౌద్ధనగర్, సీతాఫల్‌మండి డివిజన్లతో పాటు పలు ప్రాంతాల్లోని రేషన్‌షాపు కార్డుదారులకు సన్నబియ్యంను పంపిణీ చేశారు. అనంతరం బౌద్ధనగర్‌లో ఓ ఇంటిలో సన్నబియ్యంతో వండిన ఆహారాన్ని ఆ కుటుంబసభ్యులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం పేదల ప్రజల కడుపులు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన ఈ పథకం ఎంతోమందికి మేలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, నాయకులు షకీల్‌ఖాన్, బ్రహ్మజీ, అభిషేక్, రవి, జలంధర్‌రెడ్డి, కిషోర్‌యాదవ్, రవిశంకర్, వాహీదుద్దీన్, శ్రీనివాస్, బబ్లూ, చక్రి, రాధ, కల్పన, రమణి తదితరులు పాల్గొన్నారు.

తుకారాంగేట్..

ప్రభుత్వం హామీ ప్రకారం పేదలకు రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. మేడే సందర్భంగా అడ్డగుట్ట తుకారాంగేట్‌లోని పలు రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపతి, ప్రభాకర్, యూసుఫ్, గంట రాజు సాగర్, రామలీల, మంద సురేష్, జమ అనిల్ కుమార్, అనంత్ కృష్ణ, కొమురమ్మ, చంద్రకళ, లలిత యూసఫ్, జాఫర్‌లు పాల్గొన్నారు.



కార్డుదారులకు రేషన్‌బియ్యం పంపిణీ చేస్తున్న సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్



అడ్డగుట్ట ఉపేంద్ర స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎంసీపీఐ నాయకులు

అడ్డగుట్ట స్థాపన కోసం పోరాటం చేశాం

అడ్డగుట్ట, మే 1 (ఆంధ్రజ్యోతి) : సరిగ్గా నలభై ఏళ్ల క్రితం అడ్డగుట్ట స్థాపన కోసం పోరాటం చేసి జైలు పాలయ్యామని ఎంసీపీఐ సికింద్రాబాద్ జోన్ నాయకుడు జి.మల్లేష్ గుర్తు చేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం అడ్డగుట్టలో ఉన్న ఉపేందర్ స్థూపం వద్ద నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. సీపీఎం కార్యాలయం వద్ద రాజేష్, బి.లక్ష్మణ్; ఉపేంద్ర స్థూపం వద్ద బి.యాదగిరి, అడ్డగుట్ట బస్టాండ్ వద్ద రమేష్, స్రవంతి, సోమయ్య, రాజయ్య, కిష్టయ్యలు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐసీటీయూ గురువయ్య, సోమయ్య, మధు, అఖిల భారత మహిళా సమాఖ్య నాయకురాళ్లు రాజమణి, రుక్కమ్మ, బుచ్చమ్మలు పాల్గొన్నారు.